నల్లుల్ని
నాశనం చెయ్యాలనే
అతని తపన
సమస్యకు షార్ట్‌కట్‌ని
ఎలా చూపించింది?

# షార్ట్‌కట్

గంటి రమాదేవి కథ

తాగి ఆనందించడం నా జీవిత నియమం!

నమ్మకం, అపనమ్మకాల వూగిసలాట లేనిదే నా జీవితం!!

నా విధీ వధువునడిగాను, 'నీ వెలెంత?' అని!!!

నీ ఆనందం నిండిన 'గుండె పండే' అంది—

'చురుక్కు' మంది పక్కలో.

కవిత్వామృతపు లోతుల్లోనుంచి కసెక్కిన అగ్ని పర్వతాన్ని చేరుకున్నాను.

మరుక్షణం నా వేళ్ల మధ్య చిటుక్కుమని చచ్చిన శవం.

నల్లటి చిక్కటి రక్తం! కుళ్లిన జిగురు దుర్గంధం!!

కత్తులు నిండిన నోళ్లల్లారా!

బచ్చలి పళ్ల బాన కడుపుల్లారా!!

చావండిక! చావండిక!!

మా శరీరాలేం కుళాయిలు కావు పీల్చెయ్యడానికి!!

అనుకున్నాను. కసిగా నలిపాను.. నల్లి.


లేచి చదువుతున్న పుస్తకం మంచంమీద పడేసి కూచున్న కుర్చీ నేలకేసి బాదాను.

పారిపోతున్న నల్లటి రక్త పిశాచీ జీవాల్ని— ఒకటో, రెండో— కసిగా నలిపేశాను.

''ఎవ్వడా అది?'' క్రింద నుంచి యముడిలాంటి ఇంటి ఓనరు కేక.

కుర్చీ భరతం పట్టడం ఆపి, కుక్కిన నల్లిలా గోడకతుక్కుపోయాను.

లోపల శ్రీమతి పిల్లలను వాయించేస్తూ వుంది. 'భడవాఖానాల్లారా! నా రక్తం పీల్చేస్తున్నారా? వెళ్లి మీనాన్న నడగండి—' అని.



"వా" అని మొదలుపెట్టారు వాళ్లు.

వీళ్లను బాదడంలో నన్నే బాదుతున్న ఆనందం వుండేమో ఆవిడకు

మాసిపోయిన వంటింటి చీరకు చింతపండు పులుసు తాలూకు జిడ్డు రాసుకుంటూ వచ్చి అంది.

"ఓ టిక్కు ట్వంటీ పట్రాకూడదూ — చంపేస్తున్నాయి నల్లులు. రాత్రి మరీ

పే(ేగి పోతున్నాయి.''

ఆవిడ చీర ఇలా మురికి పట్టడానికి కారణం చింతపండు జిడ్డా, లేక ఆవిడేనా అన్న అనుమానం నా మెదడును తొలుస్తూనే వుంటుందెప్పుడూ—

''ఈ మధ్యన ఆ టిక్కు ట్వెంటీ పవరు తీసేసార్ట. అది తాగి విద్యార్థులు, ఇతరులు ఆత్మహత్యలు చేసుకుంటున్నార్ట'' నే చెప్పాను తెలివిగా.

''ఊహు''— అవి నిరసనగా నాకేసి చూసి లోపలకు వెళ్ళింది ఆవిడ.

వంకీకున్న చొక్కా తగిలించుకుని బయటపడ్డాను.

'టిక్ ట్వెంటీ' పదిరూపాయలుండదా?

వెధవ నల్లికి పదిరూపాయలా? పవరు పీకేసిన టిక్ ట్వెంటీ— ఇక అవేం చస్తాయి? చీప్‌గా వుండే మంచి మందు ఒకటి దొరికితే...

వేడినీళ్ళు పోస్తే! సున్నం పెడితే?

బయటకు వస్తూంటే ''సచ్చినార్నాయణా! సచ్చినారాయణా'' అని పిలిచాడు ఇంటి ఓనర్.

ఆగాను.

''ఏమిటయ్యా మేడమీద ఆ చప్పుళ్ళు?'

మూడు అగ్గిపెట్టె గదులకు ఆరొందలు తీసుకుంటున్నాడు, పైన ఈ దాష్టీకం.

''నల్లులున్నాయండీ—''

''మందు కొట్టవయ్యా!''

''మందులో పవరు తీసేసార్ట. సున్నం వేయించండి. ఆ ఘాటుకు చస్తాయి''.

పెళ్ళున నవ్వాడు ఓనర్.

''సున్నం వేస్తే నల్లగా వుండేవి తెల్లగా అవుతాయి. అప్పుడు వాటిని ''తెల్లి'' అనాలి''.

అలవాటుగా ప్రహారీ గోడవైపు నడిచాను

అవతలే బజారు!

గోడ దూకితే అక్కడే

రేషన్ షాపు, పచారీ కొట్టు, డాక్టరు, లాండ్రీ అన్నీ అటువేపే. మూడడుగుల గోడ దూకితే చాలు— సినిమాహాలు కూడా అటే... అందుకు వీలుగా రెండు రాళ్ళు వేసుకున్నాను ప్రహారీగోడ లోపలా! బయటూను. ఎవడెడతాడు బారెడు చుట్టు తిరిగి.

గేటు తీసుకువెడితే వీధంతా నడిచి కుడికి తిరిగి పది ఇళ్ళు దాటి మళ్ళీ అక్కడకే రావాలి... మొత్తం పది నిమిషాల నడక. ఇది షార్ట్‌కట్..

నేను గోడవైపు వెడుతూంటే ఇంటాయన నాకేసి క్రూరంగా చూసాడు.

అప్పుడు గుర్తుకొచ్చింది.

ఆ గోడ దూకితే, తన్ని కత్తితో పొడిచినట్టు, తుపాకీతో కాల్చినట్టు, పెట్రోలు పోసి అంటించినట్టు, మెడకు రాయి కట్టి, పాములు, తేళ్ళూ, మురుగునీరు నిండిన బావిలో తోసేసినట్టు ఫీలవుతాడాయన.

రూటు మార్చి గేటు తీసుకుని బయటకొచ్చి నిలబడ్డాను.

ఇంటాయన లోపలికెలితే, గోడ దూకాలని నా ప్లాను.

ఆయన ఫేస్‌లో ఫీలింగ్ మార్చలేదు.

రోడ్డుమీదకొచ్చాను, ప్రయోజనం లేదని.

'సచ్చినారాయణా! ఆగవోయ్!' ఆఫీసు కొలీగ్ సుబ్రమణ్యం అరిచాడు.

"ఓ! శుభ్రం మంజంగారా? ఏమిటి విశేషాలు" అన్నాను.

"ఈ శేషన్ చంపేస్తున్నాడండీ— అన్నీ అడ్డంకులే—"

సుబ్రమణ్యానికి ఎలక్షన్లో పోటీ చేసే వుద్దేశం లేదు... మరి శేషన్ ఈయన్నెలా చంపుతాడు?

"ఆ.. చూడండి— ఆ మన్‌మోహన్— ఇన్‌కంటాక్స్‌లో వాయించేసాడు. మరీ యీ భైవేలేనా?—"

మా ఇద్దరికీ ఇన్‌కంటాక్స్ కట్టే అవసరం లేనేలేదు—

"మరి ఆ కంనిష్టులు—"

"శుభ్రం మంజంగారూ— మంచి నల్లుల మందులు కావాలండి. ఆ టిక్కుట్వంటీ పవర్ లేదుట ఇదివరకట్లా!—" మాటమారుస్తూ అన్నాను.

"నల్లుల మందా? నల్లులెక్కువగా వున్నాయా?"

"అంత ఎక్కువ లేవు కాని కుడుతున్నాయి—"

"నాకు తెలీదు సచ్చినారాయణా— మరి ఆ కంనిష్టులూ, నక్సలు లైట్లూ—" సుబ్రమణ్యం గోల మానలేదు.


"వస్తా మంజంగారూ! మళ్ళీ కలుస్తా—"

"సచ్చినారాయణా! నీకో విషయం తెలుసా! బిల్లు క్లింటన్నూ, ఎలిసిన్నూ కలిసి—"

ఆయన మాటలు లీలగా వినపడుతున్నాయి. నల్లుల మందు చీప్‌గా, పవర్‌ఫుల్‌గా ఎక్కడ దొరుకుతుంది?

బజారులో నాలుగయిదు షాపుల్లో అడిగాము.

ఒకచోట చెప్పారు. ఓ చిన్న సీసా పది రూపాయలు. దాంట్లో ఏదీ కలపకూడదుట. పది బొట్లుంటుందేమో— అదీ పవర్ లేవిది.



మా ఇంటిని దాంతో తడపాలిట..

"ఎంతవుతుంది—"

"ఓ పది పట్టుకెళ్లండి—"

గుండె గతుక్కుమంది— మదనష్టపు జీవి నల్లగా వుండి అదే పేరు పెట్టుకోడమే కాకుండా, నా జేబుకు చిల్లి పెడతామనే చూస్తోంది, ఈ నల్లి— వంద గోవిందా!

"ఒక దానితో నడవదా?—"

"మీకు చీప్‌లో కావాలా? పొడరు దొరుకుతుంది— చూస్తారా—"

"నల్లి చస్తుందా?"

షాపు ఓనర్ నీళ్లు నమిలి అన్నాడు. "ఏదో కొంత చావచ్చేమో".

"శోభన నిర్భర గర్భిష్ఠీ" అన్నాను పైకే.

అర్థం నాకూ తెలీదు.. షాపువాడు అడగలేదు కూడా. వాడి మాటకూ అర్థం లేదుగా—"

కాళ్లీడ్చుకుంటూ ఇంటికొచ్చాను.

సీను మారిపోయింది.

రుసరుస లాడుతున్నాడు ఇంటి ఓనర్!

"ఎన్నిసార్లు చెప్పాలమ్మా— ఈ గోడ దాటద్దనీ. ఇదేమన్నా ట్రాఫిక్ రోడ్డా— గోడ పాడవదూ—"

"ఏమిటయ్యా పెద్ద గోడ? అరిగిపోతుందా? పిల్లలన్నాక దూకుతారు? గెంతుతారు? ఆడతారు" ధీటుగా అరుస్తోంది మా ఆవిడ.

నాకు ముచ్చెమటలు పోసాయి.

"కరుకుల్లా ఆరొందలు పోస్తున్నాం. ఇరుగ్గా మూడు గదులు, నీళ్లు కిందనుంచే, పైగా ఇంటి నిండా నల్లులే?"

ఆవేశం వస్తే అలా అరుస్తూనే వుంటుందావిడ. చిలవలు పలవలుగా ఓ సబ్జక్టులో నుంచి ఇంకో దాంట్లోకి వెళ్లి అసలు సంగతి మర్చిపోతుంది.

ఎఫెక్ట్ ఒకటే!

అవతలి వాడి వళ్లు మండెత్తిపోవడం

"కుదర్దమ్మా— వుంటే వుండండి—"

"ఏమిటయ్యా— పెద్ద బెదిరింపు... బోడి ఇల్లు నీకే వుందా— కట్టుకున్నోడికి ఒకటే ఇల్లు. కో అంటే కోటి మాకు—"

ఆరొందల్లో, సిటీ సెంటర్లో, ఇంత ఓపెన్ గ్రౌండులో ఇల్లు దొరకడం అసంభవం.

ఈ లొకాలిటీలో ఈ మాత్రం ఇంటికి వెయ్యి పైగా అవుతుంది. ఊరి శివార్లలో దొరకచ్చు... మరి సిటీకి రావడం పోవడం— అందరికీ నాలుగయిదు వందలు. ముష్టి యుద్ధాలలో రోజూ బస్సు ప్రయాణాలూ...

అప్పుడు చూసాడాయన నన్ను— పిలిచాడు.

"దా— వచ్చావా? చూడు— ఈ నెలాఖరుకు ఇల్లు ఖాళీ చేసి ఎక్కడయినా చూసుకో—" అన్నాడు నన్నుద్దేశించి.

"నెలాఖరుకు ఎందుకు? ఈ ముదనష్టపు ఇల్లు ఇప్పుడే ఖాళీ చేస్తాం—"

రెచ్చిపోతోంది ఆవిడ.

చేతులు పట్టుకు బలవంతంగా లోపలికి తీసుకుపోయాను ఆవిడను.

నా చేతుల్ని విదిలిస్తూ ఇంట్లోకి వెళుతూ అరుస్తూనే వుంది.

"పిసినిగొట్టు వెధవ... అశుద్ధం మీద

పైసలేరుకునే పుండాఖోర్—''

ఆ రాత్రి మాకు జాగరమే అయింది.

పడుకున్న అరగంటకే లేచిపోయాం.

సూదులతో గుచ్చినట్టు వళ్లంతా తూట్లు... పైగా వుక్కపోత. లైటు వేసాను.

నల్లటి బలిసిన నల్లులు— బచ్చలిపళ్లు దొర్లుతున్నట్టు.

"My Rule of life is to drink and be merry" ఈ కవిత్వం ఈ నల్లి బదుద్దాయిలకు తెలిసిపోయిందా.

ఒక్కొక్కటే కసిగా నలిపేస్తున్నాను.

ఆవిడ లేచింది— పిల్లలు లేచారు.

నులక మంచంమీద దుప్పట్లో— తలగడా గలీబులో, పుస్తకాలు పెట్టుకునే లెదరు బేగులో, కూరల సంచీ మడతల్లో, ఆఖరికి చెప్పులో, పిల్లల పుస్తకాల్లో— ఇన్నెప్పుడు పుట్టాయో..

చిన్నా పెద్దా— నలుపు, తెలుపు నల్లులు.

కులకుల లాడిపోతూ—పుట్టలు—పుట్టలు.

అందరూ నల్లుల వేట మొదలు పెట్టారు.

రెండో ఆట సినిమా వదిలినట్టున్నారు—

జనం గోడ దూకి లోపలకు వచ్చి, గేటు తీసుకుని బయటకు పోతున్నారు.

బీడీల వాళ్లు, చుట్టలవాళ్లు—

బయట నేను వేసిన రాళ్లమీద ఎక్కి, ఇవతల నేను వేసిన రాళ్లమీద దిగి!

నల్లుల్ని చంపి చంపి చెయ్యంతా మరకలయ్యాయి.

ఆ రాత్రి నాకు "అజ్ఞానాస్తమయ" మయింది.


ఈ నల్లుల మీద చేతులు లాభం లేదు... తామరతంపరగా అవి పుడుతూనే వుంటాయి.

కాంపౌండులోపల జనం తగ్గారు...

గేటు తెరిచే బయటకు పోయారు—

ఇంటాయన నిద్రపోతున్నట్టున్నాడు.

అలసటగా కళ్లు మూసుకున్నాను.



## ఓవర్ టైం

ఒక ఆఫీసరు తన క్రింద పనిచేసే అతణ్ని అడిగాడు-

"అదేమిటయ్యా నువ్వు జాయిన్ అయి రెండు సంవత్సరాలే అయింది కదా. మరి నీ సర్వీసు మూడు సంవత్సరాలు అంటావేమిటి!"

'అది కాద్సార్ ఈ రెండు సంవత్సరాల్లోనూ ఒక సంవత్సరం ఓవర్ టైం చేసాను" చెప్పాడా వ్యక్తి.

– ఎన్.రవి (కాకినాడ)

ఆయన దృష్టిలో, నేను, నా పిల్లలూ, భార్యా నల్లులం.

"ఖాళీచెయ్యి" అన్న మందుతో మమ్మల్ని వదిలించుకుంటున్నాడాయన.

*      *      *

తెల్లవారుతూనే నేను వేసిన రాళ్లూ— గోడకవతలా— ఇవతలా తీసేసాను.

కాంపౌండులో ముళ్లకంపలు కొట్టి, గోడకివతలా అవతలా వేసాను.

ఆ రాత్రి నల్లుల మందుతో ఇల్లంతా శుభ్రం చేసాను.

మై రూల్ ఆఫ్ లైఫ్ ఈజ్ టు డ్రింక్
అండ్ బి మెర్రీ
టు బి ఫ్రీ ఫ్రం బిలీఫ్ అండ్ అన్‌బిలీఫ్
ఈజ్ మై రెలిజియన్.
అయ్ ఆస్క్‌డ్ ది బ్రైడ్ ఆఫ్ డెస్టినీ హెర్ ప్రైస్
"యువర్ జాయస్ హార్ట్" షి సెడ్!

ఈ వాక్యాల్లో నాకో కొత్త అర్థం గోచరమైంది.

మళ్లీ ఆ షార్ట్‌కట్ గోడ నేను దాటదలచుకోలేదు.

నా అజ్ఞానాస్తమయ కావ్యంలో ఇదే మొదటి పేజీ.

*




తెల్లమచ్చలు

30 గంటల్లోనే తెల్లమచ్చలు మార్పు చెందడం ప్రారంభం. మరియు సహజమైన శరీరపు రంగులోనికి మారుతుంది. 7 రోజులకు మందు ఉచితం.

నెరసిన జుట్టు



ఆయుర్వేద వైద్యంతో జుట్టు అకాల నెరవుమ అరికడుతుంది. తెల్లని జుట్టుమ నల్లగా మారుస్తుంది. జుట్టు రాలడాన్ని అరికడుతుంది. చికిత్స కోసం వెంటనే వ్రాయండి. ఒక సీసా రూ.35/– మూడుసీసాలు రూ.90/– పరీక్షకై మందు ఉచితం

గుప్తరోగములు



స్త్రీ పురుషులు, దీర్ఘస్ఖలనం, శీఘ్రస్ఖలనం, అంగం బలహీనత, నపుంసకత్వం, సిఫిలిస్, గనేరియా తదితర సుఖవ్యాధులతో బాధపడుతున్నారా! స్త్రీలు లికోరియా, సంతానహీనత, ఋతుక్రమ లోపాలు, నెమ్ము నొప్పులతో బాధపడుతున్నారా! చింతించకండి. మా నూతన పద్ధతిలో పరీక్షకై 7 రోజుల మందు ఉచితం. వ్యాధి వివరాలు తెలపండి. తప్పక ఫలితం వుంటుంది. చికిత్సకై సంప్రదించండి.

RANI AYURVED (H.A)
(P.O. Katri Sarai (Gaya)